విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 29 డిసెంబర్ 2023 8పేజీలు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి : నిన్నటి రోజున విజయవాడలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశనికి జాతీయ నాయకత్వం హాజరైయి బండిచలపతిని ఏకగ్రీవంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు..తిరుపతి జిల్లా చిన్నగొట్టిగళ్ళు మండలం, యండపల్లి వారి పల్లి లో ఒకసాధారణ కుటుంబం లో పుట్టి హై స్కూల్ స్థాయి నుంచి విద్యార్థులు కు సహాయం చేసే దృక్పథం తో నాయకత్వ చొరవ చూపే వరాణి, తర్వాత ఇంటర్ మీడియట్ పీలేరు ప్రాంతం లో ప్రియదర్శిని జూనియర్ కాలేజ్ లో చదువుకునే సమయంలో విద్యార్థులకి బస్‌లు సమయానికి అందుబాటలో ఉండేలా పోరాటం చేసి విజయం సాధించగా ఆ సమయంలో మద్దతుగా నిలిచినా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం లో సాధారణ సభ్యులు 2011 లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.. తధనంతరం డిగ్రీ చదువు కోసం తిరుపతి లోని ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ లో డిగ్రీ చదువు కునే సమయంలో కళాశాలలో అన్యాయం గా డిటైన్ చేసిన విద్యార్థులకి న్యాయం చేయాలనీ విద్యార్థులందరిని సమీకరించి పోరాటం చేస్తున్న నేపథ్యంలో నను జిల్లా నాయకత్వం గుర్తించి కళాశాల అధ్యక్షులు గా మొదట ఎన్నుకోవడం జరిగింది.

2లో

విధులు నిర్వర్తించకుండా గుడులు కడుతున్న

ఎమ్మార్వోను తక్షణమే సస్పెండ్ చేయాలి

నూతనంగా నిర్మిస్తున్న షెడ్ ను తొలగించకపోతే మేమే తొలగిస్తాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజల పన్నులతో ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటూ ప్రజల కొరకు విధులు నిర్వర్తించకుండా మత చాందసంతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ గుడులు కడుతున్న రామచంద్రపురం ఎమ్మార్వో వెంకటేశ్వర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు గురువారం స్థానిక తిరుపతి అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమని అలా గుడిలో గోపురాలు కట్టుకోవాలి అనుకుంటే ఎమ్మార్వో వృత్తికి రాజనామా చేసి బయట ప్రాంతంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలను సేకరించి గుడులు కట్టుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ప్రభుత్వ కార్యాల యాలకు కనీసం దారి కూడా లేకుండా రోడ్లను ఆక్రమించి గుడిలో రథాలు ఉండడానికి షెడ్లో నిర్మించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వ కార్యాలయం అనేది అన్ని మతాలకు అన్ని కులాలకు చెందిన కార్యాలయం అని అలాంటి కార్యాలయంలో ఒక మతానికి ప్రాధాన్యత కల్పిస్తూ గుడులు కట్టడం మిగతా మతాల వారందరికీ కూడా అవమానపరుస్తూ వారి మనోభావాల్లో దెబ్బతీయటమేనని వారన్నారు ఈరోజు రోడ్డు ను ఆక్రమించి కడుతున్న షెడ్ పూర్తిగా వెనుక వైపు ఉన్న అనేక ప్రభుత్వ కార్యాలయాలు ట్రైనింగ్ సెంటర్ లకు వాహన రాకపోకలకు కూడా సదుపాయం లేని పరిస్థితులలో రోడ్డు ఉన్నందున అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును పూర్తిస్థాయిలో తొలగించాలని లేకపోతే సిపిఐ నాయకత్వంలోనే నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును తొలగించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజా అవసరాలకు ఉండాలతప్ప ఒక మతానికి సంబంధించిన పద్ధతుల్లో ఇలాంటి చర్యలో చేపట్టడం బాధ్యత కలిగిన తాసిల్దార్ కి మంచిది కాదని వారి హెచ్చరించారు. స్థానిక తిరుపతి అర్బన్ తాసిల్దార్ వెంకటరమణ స్పందిస్తూ సిపిఐ చేసిన సూచన మేరకు తక్షణమే దాన్ని తొలగిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జె విశ్వనాథ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్,

2లో

ఉద్యోగుల సంక్షేమం విషయంలో వెనక్కి తగ్గం

- ఉద్యోగులతో విడదీయరాని బంధం - టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి
- ఈ ప్రభుత్వం వల్లే ఉద్యోగుల కల సాకారమైంది : టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి
- ముఖ్యమంత్రివర్యులకు, టీటీడీ చైర్మన్ కు రుణపడి ఉంటాం : టీటీడీ ఉద్యోగులు
- మహతిలో వేడుకగా టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ పండుగ

విశాలాంధ్ర - తిరుపతి : ఉద్యోగుల సంక్షేమం, ధార్మిక ప్రచారంలో వెనుకడుగు వేసేది లేదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని విమర్శలు ఎదురైనా కార్మికులకు, ఉద్యోగులకు మేలు చేయడంలో వెనక్కు తగ్గే ప్రసక్తి లేదని ఆయన చెప్పారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ పండుగ కార్యక్రమం గురువారం ఉదయం తిరుపతి మహతి ఆడిటోరియంలో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది ఉద్యోగులకు తన చేతుల మీదుగా ఇంటి స్థలాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. తన జీవితంలో ఇది మహదానందం కలిగించిన రోజని ఆయన చెప్పారు. 17 సంవత్సరాల క్రితం తాను టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖరరెడ్డిని కలిసి ఉద్యోగుల ఇళ్ల స్థలాల విషయమై చర్చించినట్లు చెప్పారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇంటిస్థలాలు మంజూరు చేసినట్టు 2009లో శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ఇదే వేదిక మీద తెలియజేశారని ఆయన గుర్తు చేశారు. తాను ఆరో తరగతి నుంచి డిగ్రీ దాకా టీటీడీ విద్యాసం స్థల్లోనే చదివానని ఆయన చెప్పారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తన ద్వారా సాధించే రోజు రావాలనే కోరిక దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో సాకారమైనందుకు ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే విషయం గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాను సంప్రదించినప్పుడు ఆయన ఉద్యోగులందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇద్దామని చెప్పారన్నారు. అయితే చట్ట ప్రకారం ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే నామమాత్రపు ధరతో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులందరికీ కూడా ఇంటి పట్టాలు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో ఈఓ ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర కార్యనిర్వాహకవర్గం తనకు చేదోడు వాదోడుగా ఉండి ముందుకు నడిపించారని చైర్మన్ అభినందించారు. పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టీటీడీకి ఇవ్వడంలో జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి కృషి కూడా అభినందనీయమన్నారు. ఇందు కోసం బుధవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో 87 కోట్ల రూపాయలు మంజూరు

2లో

ఆట అదుర్స్...యువతలో ఉత్సాహం

3వ రోజు చెలరేగి ఆడిన క్రీడాకారులు - నియోజకవర్గంలో పర్యటించిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తుమ్మలగుంటలో తిరుపతి జిల్లా జేసీ శుభం బన్సల్ పర్యవేక్షణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర ' ఉత్సాహభరితంగా సాగుతోంది. గురువారం 3వ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో ఆయా పంచాయతీల్లో టోర్నీలు హోరా హోరీగా సాగాయి. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను నియోజకవర్గ పరిధిలో పర్యటించి పర్యవేక్షించారు. తనకిష్టమైన క్రికెట్‌ను ఆడి యువతను ఉత్సాహ పరిచారు. క్రీడల నిర్వహణ, క్రీడా కారుల అనుభవాలను ఆరా తీస్తూ మోహిత్ రెడ్డి ముందుకు సాగారు. క్రీడాకారులకు కిట్లు అందజేశారు. తుమ్మల గుంటలో.. .తిరుపతి రూరల్

2లో

రహదారి నిబంధనలు తూచ్

----- భారీ వాహనాలతో తరచూ ప్రమాదాలు -----

విశాలాంధ్ర-తొట్టంబేడు : రహదారి నిబంధనలు చాలా మంది పాటించడం లేదు. ముఖ్యంగా భారీ వాహనాల చోదకులు ఈ నిబంధనలు పాటించక పోవడంతో పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేగాకుండా ఈ వాహనాల కారణంగా ఈ మార్గంలో నిత్యం ట్రాఫిక్ స్తంభించి పోతోంది. అయినా అధికారులు తగు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రాలు. ఈ ప్రాంతాలకు నిత్యం వేలాది మంది వస్తుంటారు. అత్యధికులు తమ సొంత వాహనాల్లో ప్రయాణం చేస్తుంటారు. ఇక పూతలపట్టు-నాయుడుపేట మార్గం జాతీయ రహదారి కావడంతో పెద్ద సంఖ్యలో లారీ వస్తుంటాయి. ప్రస్తుతం ఈ రహదారి వెడల్పు పనులు చేస్తున్నారు. రేణిగుంట నుంచి నాయుడుపేట వరకు ఈ పనులు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో కొంతమంది లారీలు, టిప్పర్లు ద్వారా పరిమితికి మించి లోడ్లు వేసుకుని ఈ మార్గంలో వెళుతున్నారు. ముఖ్యంగా ఇసుక, కంకర, మట్టి ఇలా పరిమితికి మించి తీసుకుపోతున్నారు. ఇలా చేయడం వలన రోడ్డు బాగా దెబ్బతింటోంది. అధిక లోడ్లతో రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి.

వెనక్కి తగ్గం

(మొదటి పేజీ తరువాయి) చేయించడంలో ఈవో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఉద్యోగులతో తమకున్న బంధాన్ని విడదీయలేరని కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించా నన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం టీటీడీ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే 800 అప్పీళ్లను కొత్త బోర్డు వచ్చాక పరిష్కరించామని, భవిష్యత్తులో డిపి కేసులు లేకుండా ఉండేలా ఉద్యోగులు పనిచేయాలని కోరారు.అనంతరం సీనియర్ అధికారుల సంఘం తరపున టీటీడీ పీఆర్వో డా. టి.రవి, పలువురు ఉద్యోగులు ప్రసంగించారు. ఆ తరువాత టీటీడీ ఛైర్మన్, ఈవో చేతుల మీదుగా ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తక్షణమే సస్పెండ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం రామకృష్ణ , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు మహిళా సమాఖ్య నాయకురాలు హరిత, ప్రమీల, నాయకులు వినయ్ హరికృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బండి చలపతి

(మొదటి పేజీ తరువాయి) తర్వాత ఆర్ట్స్ కాలేజ్ కార్యదర్శి గా తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి గా తర్వాత ప్రఖ్యాతి కాంచిన ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి ఎన్నికై యూనివర్సిటీ లో అనేక విద్యార్థి సమస్యలని పరిస్కారం చేయడం జరిగింది.. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు గా జిల్లా ప్రధాన కార్యదర్శి పని చేసి జిల్లా విడిపోయిన తర్వాత తిరుపతి జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శి పని చేసారు..జిల్లాలో నూతన జూనియర్ కాలేజ్ ఏర్పాటుకోసం, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల కోసం, విద్య హక్కు చట్టం అమలులో అనేక పోరాటాలు చేసి దాదాపు గా 17 పైగా కేసులు టీటీడీ విద్యార్థుల కు న్యాయం మైన సమస్యలు పరిస్కారం కోసం రెండు సార్లు 5రోజులు పాటు తిరుపతి సబ్ జైలుకు వెళ్ళటం ఇవన్నీ గుర్తించిన రాష్ట్ర, జాతీయ నాయకత్వం బండి చలపతి ని ఏనుకోవడం పట్ల పలువురు ప్రజాసంఘాల నాయకులు మేధావులు స్నేహితులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా బండి చలపతి మాట్లాడుతూ ఉమ్మడి, చిత్తూరు, తిరుపతి లో విద్యార్థుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసారాని తన పైన నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏనుకునందుకు సిపిఐ తిరుపతి జిల్లా పార్టీ కి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న కాలం లో విద్యార్థుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తానని, తను పుట్టి పెరిగి చదువుకున్న చిన్నగొట్టిగళ్లు మండల ప్రజలకు సేవచేయాలని ఉందని మండల యువకులు ప్రజలు ఆశీర్వదిస్తే రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్దమవుతానని తెలియచేసారు.

ఆట అదుర్స్...యువతలో ఉత్సాహం

(మొదటి పేజీ తరువాయి) మండలం తుమ్మలగుంట క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, తిరుపతి జిల్లా జేసీ శుభం బన్సల్ పర్యవేక్షించారు. ఇరువురు క్రికెట్ ఆడి సందడి చేశారు. ముందుగా జేసీ బౌలింగ్ చేయగా తుడా ఛైర్మెన్ బ్యాటింగ్ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని జేసీ యువతకు సూచించారు. క్రీడాకారులు చెలరేగి ఆడారు. దుర్గసముద్రం పంచాయతీలో కూడా సందడి నెలకొంది. తుడా ఛైర్మెన్ పర్యవేక్షించారు. క్రీడాకారులు పోటాపోటీగా ఆడారు.

రహదారి నిబంధనలు తూచ్

(మొదటి పేజీ తరువాయి)ఈ విషయం రవాణాశాఖ వారికి తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు పోతున్నాయి. ఉన్నతాధికారులైనా స్పందించి అధిక లోడ్లతో వెళుతూ నిబంధనలు పాటించని వాహన దారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ కాంటాక్ట్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం రోజున స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సూచన మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు అదే కాకుండా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచ ంద్రారెడ్డి విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంధన శాఖ కార్యదర్శి కే విజయనంద్ కు ఆదేశాలు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు అదే రీతిలో మా ప్రధాన సమస్యలైనా ఇంధన శాఖ ఆధ్వర్యంలో మూడో పార్టీ విధానాన్ని రద్దుచేసి నేరుగా జీతాలు చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు విద్యార్హత అనుభవాన్ని ఆధారంగా పర్మినెంట్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని పి ఆర్ సి లో యాజమాన్యం తీసుకోవాల్సిన సర్వీస్ ఇంక్రిమెంట్స్ డి ఏ హెచ్ ఆర్ ఏ ఇన్సూరెన్స్ రిటైర్డ్ అవుతున్నటువంటి కార్మికులకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలను విధి విధానాలు ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి మా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి ఎన్నో ఏళ్ళు గా సేవలందిస్తున్న మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో చంద్ర గంగాధర రమణరాయుడు ఆనంద్‌బాబు మనీష్ రుద్రేశ్ మని జితేంద్ర మళ్ళీ హంబికేష్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి ఆర్ కె రోజ సెల్వమని ఇంటిని ముట్టడి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : అంగన్వాడి ఐక్య కార్యచరణ రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు నగరిలో 18 రోజు సమ్మెలో భాగంగా నగరి నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి ఆర్ కె రోజ సెల్వమని ఇంటిని అంగ న్వాడి కార్యకర్తలు కార్మిక సంఘాల నాయకులు ముట్టడి చేశారు.నగరి నియోజకవర్గంలోని అంగన్వాడి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యవైఖరిశించాలని,జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే ?1000 అమలు చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటికి చేరుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ మాట్లా డుతూ 16 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కా రం చేస్తామని జీతాల పెంచుము సమ్మె విరమించమని చెప్పడం ఎంతవ రకు సమంజసమని ప్రశ్నించారు. పక్కనే ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీలకు గ్రాజిటీ ఇస్తున్నారని గుర్తు చేశారు. అంగన్వాడి జీతాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పడం చాలా దురదృష్టకరమని అయితే వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి వందల కోట్ల రూపాయల అప్పులు తెచ్చిందని కేవలం అంగన్వాడీల జీతాలు పెరిగితే 320 కోట్లు మాత్రమే ఉందని అంగన్వాడి జీతాలు కచ్చితంగా పెంచేందుకు కృషి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 రోజుల తర్వాత చెప్పడంలో ప్రభుత్వం అంగన్వాడీల మనోధైర్యాన్ని మరింత దెబ్బ తీసేందుకు నిరాశ కల్పించేందుకు, అంగన్వాడీలను బెదిరించేందుకు కుట్ర పంధ తుందని వారు తెలిపారు. చేతనైతే అంగన్వాడీల జీతాలు పెంచుతూ జీవోలు ఇవ్వాలని అలాగైతే మూడు నెలల తర్వాత వచ్చే ప్రభుత్వం ఏదైనా కూడా ఆ జీతాన్ని అమలు చేసి చేయాలని పోరాటం చేసే హక్కు కార్మికులకు వస్తుందని వారు గుర్తు చేశారు. సమ్మె కొనసాగి స్తామని ఎన్ని సమస్యలు వచ్చినా నిలదొప్పుకుంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. అంగన్వాడి సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీలు వైయస్సార్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చ రించారు అనంతరం మంత్రిగారి ఆఫీసులో వినతిపత్రం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐటియుసి ఐ ఎఫ్టీయు జిల్లా కార్యదర్శులు సురేంద్ర కోదండయ్య సురేంద్రనాథ్ ఏఐటీయూసీ సిఐటియు నాయకులు వెంకటేశు పెరుమాళ్ వేలన్ భాష అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు ధనకోటి పంచవర్ణ కస్తూరి విజయ ఉమ కళ, మైధిలి శీలా షర్మిల భవాని చాముండేశ్వరి అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

ప్రమాదంలో "చంద్రగిరి' భవిష్యత్తు

మేల్కోనకపోతే 20 ఏళ్లు వెనక్కే- పులివర్తి సుధారెడ్డి.

విశాలాంధ్ర - చంద్రగిరి: వైసీపీ పాలనలో చంద్రగిరి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని, నియోజకవర్గంలోని అన్ని వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయని చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు.. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె చంద్రగిరి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికి తిరిగి ఆర్టీసీ, విద్యుత్ చార్జీల పెంపు, రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన, ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు తెలియజేశారు. మేల్కోనకపోతే 20 ఏళ్లు వెనక్కి వెళ్ళే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని నాలుగు పదవులు ఇచ్చింది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికా లేక వ్యక్తిగతంగా లబ్ది పొందడానికా అని ప్రశ్నించారు. కనీసం నాయకులు, కార్యకర్తలు అయినా గుర్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, సక్కూరి ధనంజయ రెడ్డి, సింగు సుధా, రాజులు గారి వినోద్ రెడ్డి, కాపు వీధి సునీల్, మన్సూర్, లంకెల్ల లలిత, నాయుడమ్మ,సుబ్బమ్మ, జనసేన నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొని శారీరక దృఢత్వాన్ని పెంచుకోండి

తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -పాకాల : యువతీ ,యువకులు క్రీడలలో పాల్గొని శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పాకాల మండలంలోని ఉప్పరపల్లి , గానుగపెంట పంచాయతీలలో కొనసాగుతున్న ఆడదాం ఆంధ్రా కార్యక్రమంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. యువకులతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లా సంతో పాటు, శారీరక దృఢత్వం పెరుగుతుందని యువతీ, యువకులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ ,స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపిటీసీలు మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

చిరస్మరణీయంగా చెవిరెడ్డి పాలన

అన్నయ్యను గెలిపించాలంటూ హర్షిత్ రెడ్డి వేడుకోలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన క్రుషిని ఎన్నటికీ మరువలేమని పల్లెజనం బహిరంగంగా చెబుతున్నారు. కరోనా వంటి కష్టం వచ్చినా వరదలు వంటి విపత్తు వచ్చినా ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా సరే నేనున్నాను అంటూ అండగా నిలిచే ఆయన తెగువ పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనస్సు పట్ల పల్లె ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవా లంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే మార్గమన్న ఆలోచనకు వచ్చినట్టు బహిరంగంగా చెబుతున్నారు. చంద్రగిరి మండలం కొటాల పంచాయతీ అనంతగుర్రప్పగారిపల్లి, పాండురంగ య్యాగారి పల్లి, కొటాల గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందించిన తర్వాత వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండవ రోజు అట్టహాసంగా ముగిసిన

మొహంజో దారో ఆవిష్కరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: డిసెంబర్ 27 మరియు 28, 2023 తేదీలలో "మొహంజో దారో ఆవిష్కరణ 100వ సంవత్సరాన్ని జరుపుకుంటున్న" సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో రెండు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించారు. రెండవ రోజు కూడా అతిధుల సత్కారాలను స్వాగతిస్తూ దీప ప్రజ్వలన, దేవతారాధన నృత్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం వేడుకలకు నాంది పలి కింది. అతిథులలో మోహన్ బాబు విశ్వవిద్యాలయ చాన్సిలర్ మరి యు శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ మంచు మోహన్ బాబు, ముంబయిలోని ఎడ్యుకేషన్ వరల్డ్ యొక్క సి.ఇ.ఓ. భవిన్ షా, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అమరేందర్ నాథ్ ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ పాటిల్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఫోటో గ్యాలరీ మరియు వివిధ రకాల సాంప్రదాయ ఆటలతో మొహెంజొదారో సంస్కృతికి సంబంధించిన అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించారు. కలంకారి డిజైనర్లు, బుట్టలు అల్లేవారు మరియు మట్టి కళాకారులచే నిర్వహించబడే స్టాల్స్ మరియు పర్స్ షాప్స్ కూడా వేడుకల్లో భాగంగా ఉన్నాయి. దీనికి తోడు శిల్ప సంకల్ప, టీటీడీ శిలా విగ్రహ రూపకర్తలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎడ్యుకేషన్ వరల్డ్ సి.ఇ. ఒ, భవిన్ షా పాఠశాల విద్యార్థుల స్మారక ప్రయత్నాలకు ముగ్ధులయ్యారు. ఆర్కియాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ శ్రీ అమరేందర్ నాథ్ తన ప్రసంగంలో విద్యార్థుల ఆనందోత్సవం మరియు ఉత్సాహంతో పాటు ప్రోత్సాహాన్ని అందిస్తూ తన ప్రశం సలతో రెండు రోజుల కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు పోస్ట్ కార్డులతో నిరసన

విశాలాంధ్ర -కార్వేటినగరం : కార్వేటినగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్వేటినగరం ,వెదురుకుప్పం, శ్రీరంగారాజ పురం మండలాలకు చెందిన కార్యకర్తలు నేర్పుర్లు గురువారం 16వ రోజు వినూతన రీతిలో సమ్మెలో భాగంగా పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మమత, ఏఐటియుసి రాధమ్మలు మాట్లాడుతూ తాము 16 రోజులుగా సమ్మె బాట పట్టిన తమకు న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించకపోవడం బాధాకరమన్నారు. ఉన్నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కంటి వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెపి మాట తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేపట్టాలని ప్రభుత్వం నిర్మించేస్తారు.తమ సమస్యలు పరిష్కరింటేంతవరకు సమ్మె ఆగదని హెచ్చరించారు.అంగన్వాడి యూనియన్ వర్థిల్లాలి అంటే నినాదాలు చేపట్టారు.తమకు మద్దతు తెలిపిన పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాణి,నాగమ్మ,వల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

దిగ్విజయంగా అన్నా కాంటీన్

విశాలాంధ్ర - పలమనేరు : జాతీయ రహదారి ప్రక్కన మార్కెట్ కమిటీ వద్ద మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినప్పటి నుండి దిగ్విజయంగా 255 రోజులుకొనసాగుతుం దన్నారు. అదేవిధంగా నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం కిలో రెండు రూపా యలు బియ్యం ప్రవేశపెట్టారని అలాంటి కార్యక్రమాన్ని నిరంత రాయంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సహకారంతో నడపబడుతున్న అన్నా క్యాంటీన్ ను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ గంగమ్మ గుడి చైర్మన్ మురళీకృష్ణ,సురేష్, చిరంజీవి,పర్వీన్, ప్యారుబా సాబ్, తదితరులు పాల్గొన్నారు.

స్మశానానికి దారి లేక అవస్థలు పడుతున్న ప్రజలు

సారూ... స్మశానానికి దారి ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మండలంలోని గుంట కింద పల్లి గ్రామంలో స్మశానానికి దారి కల్పించండి అంటూ బాధితులు పేర్కొంటున్నారు. మరణించిన తర్వాత కూడా ప్రశాంతంగా బాధితులను స్మశానానికి తీసుకెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. ఓవైపు ఆక్రమణలు మరోవైపు దారి సమస్యలతో మొరపెట్టుకుంటున్నామని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన స్మశాన స్థలాలు దారి సమస్యలు తీరు మారటం లేదని. అయినా ఇకనైనా రెవెన్యూ ప్రభుత్వ అధికారులు స్పందించి దళిత కాలనీల స్మశాన స్థలాలు కాపాడాలని రోడ్డు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పుస్తకాలే నిజమైన స్నేహితులు

విశాలాంధ్ర - పలమనేరు : పుస్తకాలే నిజమైన స్నేహితులని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు వి. తులసి నాదం నాయుడు అన్నారు. గురువారం గురుకుల పాఠశాలలో పిల్లలకు గ్రంథాలయ పుస్తకా లను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా గంగవరం మండలం విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు మాట్లాడుతూ.. .పుస్తకాలు చదవడం ద్వారావ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానా చార్యులు ప్రశాంతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ వద్దే ప్రైవేటు బస్సులు,ఆటోలు హవా.

చోద్యం చూస్తున్న ఆర్టీసీ డిపో అధికారులు.

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ వద్దే ప్రైవేటు బస్సులు, ఆటోల హవా కొనసాగుతోంది.ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం,నిర్లిప్త ధోరణి వల్ల రాను రాను ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ప్రైవేటు వాహనాలకు నిలయంగా మారుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా సత్యవేడు డిపో నుంచి ఇటు పుత్తూరు టు వయా తిరుపతికి, అటు శ్రీకాళహస్తి,చెన్నై ,సులూరుపేట, నెల్లూరు వంటి ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తి నుంచి వయా సత్యవేడు మీదుగా తమిళనాడు తిరువలూరుకు పలు ప్రైవేట్ బస్సులో నడుస్తోంది.ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ బస్సులను ఆర్టీసీ బస్టాండ్కు అతి సమీపంలో నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడం సర్వ సాధారణంగా మారిపోయింది.దీంతోపాటు ఆటో డ్రైవర్లు కూడా ఒక అడుగు ముందుకేసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్కడ బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులను ఎక్కించుకొని పోతున్నారు. ఆర్టీసీ నిబంధన మేరకు ఆర్టీసీ బస్టాండ్కు దాదాపు 500 మీటర్ల దూరంలో ప్రైవేట్ వాహనాలను ఆపుకోవాల్సి ఉంది.అయితే ఇక్కడ ఇవేవీ అమలు కావడం లేదు.స్థానిక ఆర్టీసీ అధికారులు దీనిపై నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రైవేటు వాహనాల డ్రైవర్లు,సిబ్బంది వారు ఇష్టానుసారం వ్యవహరించడం పరిపాటిగా మారిపోయింది.ఆర్టీసీ బస్టాండ్ ను ప్రైవేటు వాహనాలకు నిలయంగా మారిన ఆశ్చర్యపోనక్కర్లేదు.సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రైవేటు బస్సుల, ఆటోల హవా అధికం కావడంతో ఆర్టీసీ బస్సుల ఆదాయానికి గండిపడుతోంది.పైగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులను సైతం ప్రైవేట్ బస్సులు, ఆటోలు తరలించడం వల్ల ఆర్టీసీ బస్సులు పలు సందర్భాల్లో ఖాళీగా వెళ్లే పరిస్థితి వస్తోంది. దీంతోపాటు మార్గ మధ్యలో కొన్ని బస్ స్టాపు వద్ద ఆర్టీసీ బస్సులను ఆపినా ఆగక పరుగులు తీస్తున్నట్లు ప్రయాణికులు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కిలోమీటర్లు తిరిగి వస్తే చాలుననట్లు ప్రస్తుత ఆర్టీసీ యాజమాన్య వ్యవహార శైలి మారడం వల్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా దీనిపై సత్యవేడు ఆర్టీసీ అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రైవేటు వాహనాలు ఆపుకోవడాన్ని నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకోవడం పాటు వివిధ రూట్లో బస్ స్టాపు వద్ద తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులు ఆగి ప్రయాణికులు ఎక్కించుకునేలా చూడాల్సి ఉంది.

వీరు డ్రాపౌట్స్ కాదా?బాలకార్మికులను నిర్మూలించరా?

విశాలాంధ్ర - చౌడేపల్లి : గతం లో ప్రాథమిక విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ .ఐ.ఏ.యస్ ఏమన్నారో గుర్తుందా? ఒక్క డ్రాపౌట్స్ కనిపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తామన్నారు.ఐతే ఇప్పుడు చేయండంటూ న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్. వివరాలు ఇలా ఉన్నాయి చౌడేపల్లి మండలం లోని చారాల గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుచున్న అరుణ్,చైతన్య అను ఇద్దరు పిల్లలు పాఠశాలకు వెళ్ళకుండ డ్రాపౌట్స్గా ఉంటూ నేడు బాలకార్మికులు గా మారి కూలిపనులు చేసుకుంటున్నారు.ఐతే గతంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఏమన్నారో గుర్తుచేసుకుంటూ ఒక డ్రాపౌట్స్ ఉంటే రాజీనామా చేస్తానన్నారు కదా ఐతే ఇప్పుడు రాజీనామా చేయమనూ అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థ పూర్తిగా నిర్మూలించాలని విద్యార్థులకు తగిన సౌకర్యాలు అందించాలని నాడు-నేడు ద్వారా ఉచితంగా ఇస్తుంటే ఇలా బాలకార్మికులు తయారవుతుంటే సచివాలయ సిబ్బంది ఏమి చేస్తున్నారని ఆయన అన్నారు.కావున వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

17వ రోజుకు అంగన్వాడీల సమ్మె

పోస్టు కార్డులతో వినూత్న నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కు పోస్టు కార్డుల ద్వారా పంపి వినూతనంగా నిరసన తెలిపారు. రూ.26 వేలు వేతనం, గ్రాట్యుటీ, పెన్షన్, పదోన్నతి, ఉద్యోగ భద్రత అంశాల్లో ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పష్టమైన హామీ రాకున్నా వెనక్కి తగ్గేది లేదని లు స్పష్టం చేశారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు రోజుకో రీతిలో ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని తెలియజేస్తూనే ఉంటామని చెప్పారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం ప్రత్యేక విద్యుత్ అదాలత్ను ఏడిఏ చిన్నప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జ్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రామ మోహన్ రావు, అంజనీ కుమార్, ఈశ్వరమ్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, తదిత రులు హాజరైనారు.ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించే అందుకోసం పలమనేరు, పలమనేర్ రూరల్, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట,సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పాల్గొనవ చ్చును.ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు పరిష్కారం కాని సమ స్యలు రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరచి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.అందులో భాగంగా గబ్బిళ్ళకోటూరు 6. 7.8 వార్డులుగా ఉన్నాయి . 6 వార్డు కౌన్సిలర్ శారదమ్మ సుబ్రహ్మణ్యం గౌడు,గ్రామంలో ఇనుప కరెంటు స్తంభాలు ఉన్నాయి. అదేవిధంగా సింగిల్ ట్రాన్స్ఫార్మర్ ఉన్నాయి. ఆ వీటివల్ల ప్రజలకుచాలాప్రమాదం ఉన్నది. వర్షాకాలం అప్పుడుకరెంట్ షాక్కుప్రజలు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి వాటినిమార్చిసిమెంట్ స్తంభాలుఏర్పాటు చేయాలనికోరారు.అదేవిధంగాబీసీ కాలనీలోకరెంటు వైర్లుచాలా క్రిందకు వేలాడుతున్నాయి. చెట్లకు తగిలికరెంట్ సప్లైప్రజలకు తగులుతున్నది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

మందుబాబుల అడ్డాగా ఫారెస్ట్ చెక్ పోస్ట్

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలో అటవీ సంపద అక్రమంగా తరలిపోకుండా ఉండాలని మండలంలో శెట్టిపేట లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్టు ఏర్పాటు చేశారు.ఐతే కొద్దిరోజుల తర్వాత చెక్ పోస్టు మూతబడింది.అప్పటి నుండి నిరుపయోగంగా ఉంది.అలా నిరుపయోగంగా ఉండటం వలన కర్ణాటక సారా ప్యాకెట్లు అమ్మేవారికి అడ్డాగా మారిందని ,గతం లో ఈ చెక్ పోస్టు తెరచివుంచి నప్పుడు ఎటువంటి అసాంఘిక చర్యలు జరిగేవి కావని అది మూతపడినప్పటి నుండి మందుబాబుల అడ్డాగా మారింది.గతం లో ఇక్కడ మధుర మలై అడువుల నుండి ఎటువంటి కలప అక్రమ రవాణా జరిగేది కాదు.మదుర మలై అడవుల నుండి వృక్షసంపద రాత్రికి రాత్రే తరలిపోతుంది. .కావున సంబందిత అధికారులు వెంటనే చెక్ పోస్టు ను పునరుద్దరించాలని ప్రజలు కోరుచున్నారు.

ముఖ్యమంత్రికి అంగన్వాడీలు మూకుమ్మడి ఉత్తరాలు

విశాలాంధ్ర- సత్యవేడు:తమ సమస్యల సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఉధృతంగా మారుతుంది.సమస్యలపై అంగన్వాడి నాయకులతో ప్రభుత్వం రెండుసార్లు జరిపిన చర్చలు విఫలం కావడంతో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. ఇందులో భాగంగానే అంగన్వాడీల సమ్మె గురువారంతో 17వ రోజుకు చేరుకుంది.ఈ నేపథ్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా ఆందోళన నిర్వహించారు.తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు మూకుమ్మడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.గత 17 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమ న్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు.తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తా మంటూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన గుర్తు చేశారు. మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాల న్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాల న్నారు.సర్వీసులో ఉండి చనిపోయిన కార్యకర్త కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూ లంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా మా కక్షిదారుడైన బ్రాంచ్ మేనేజర్ డి.సి.బి.బ్యాంక్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచ్ వారి బ్రాంచ్ మేనేజర్ సూచనలమేరకు ఇచ్చిన టీగట్టా ప్రకారం చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, ముత్తిరేవుల గ్రామంలో కాపురముండు సి.చిరంజీవి, తండ్రి సి.గణపతికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్స్ నెం. 2705/1991 ఎస్.ఆర్.ఒ. 1022, డోర్ నెం. 13-6-616J3/44 పెద్దకాపు లేఔట్, తిరుపతి ఇంటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ వారి గ్రామం నుండి పూతలపట్టు తాలూక ఆఫీసుకు వెళ్ళుతుండగా స్థిరాస్తికి సంబంధించిన లింక్ డ్యాకుమెంట్స్ దారిపోయినవి. సదరు డాక్యుమెంట్స్ ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు డాక్యుమెంట్స్ద్వారా సి.చిరంజీవి ఈ క్రింది షెడ్యూలుపై నకలు పత్రము ద్వారా లోన్ మంజూరు చేయుటలో ఎవ్వరికైననూ ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఏడు రోజులలోగా మీకు గల అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తెలియపరచవలసినది. లేని ఎడల ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి లోను మంజూరు చేయబడును.

షెడ్యూలు : తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, నెం.29 తిరుపతి గ్రామ లెక్కదాఖలా, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 13వ వార్డుకు చేరిన పెద్దకాపు లేఔట్ ఏరియాలో సర్వే నెం.12/1రులో, ఇంటి నిర్మాణార్థమై తిరుపతి మున్సిపాలిటీ వారి వలన పరిమిట్ నెం. 374/96జి1, తేది: 22-4-1997గా అప్రూవల్ పొంది నిర్మించియుండు డోర్ నెం. 13-6-616/జె3/44, (అసిస్మెంట్ నెం. 1012003181)గల ఆర్.సి.సి. ఇంటికి కొలతలు తూర్పు - పడమర : 15అ॥లు, ఉత్తరం - దక్షిణం :38.1/2 అ॥లు 577.5 చ॥అ॥లు.

నగరం సునీల్ కుమార్, అడ్వకేట్, తిరుపతి.

పుత్తూరు సిద్ధార్థ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో

ఆండ్రాయిడ్ పై 15 రోజుల వర్క్ షాప్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలంలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ సి.ఎస్.ఇ నిర్వహించిన ఆండ్రాయిడ్ యాప్ డిజైన్ విజయవంతంగా పూర్తి కాబడింది ఇందులో భాగంగా మూడో సంవత్సరం చదువుతున్నటువంటి సి ఎస్ ఈ, సి ఎస్ ఎం, సిఏడి, సి ఎ ఐ, సిఐసి ,సిసిసి మరియు సి ఎస్ ఐ టి విద్యార్థులు ఆప్ డిజైన్ లోని ఎన్నో ముఖ్యమైన మెలకువలను ప్రముఖ కంపెనీలలో పని చేస్తున్నటువంటి ప్రముఖులచే నేర్చుకున్నారు ఇందులో భాగంగా కళాశాల అధినేత డాక్టర్ కొండూరు అశోక్ రాజు ఇలాంటి ఇన్నోవేటివ్ వర్క్ షాప్ లు నిర్వహణకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలియజేశారు. వర్క్ షాప్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి .సుబ్బరాజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే చంద్రశేఖర్ రెడ్డి ద్వారాఅం దజేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా నేటి సమాజానికి ఎంతో ఉపయో గకరమైనటువంటి మెలకువలను నేర్చుకున్నారు తద్వారా విద్యార్థులు తమలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసి నేటి సమాజానికి ఉపయోగపడే అప్లికేషన్స్ తయారు తయారు చేస్తూ తద్వారా మంచి వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగం పొందడానికి సహాయపడు తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి .ఎస్. ఈ. హెచ్ ఓ డి అండ్ ప్రొఫెసర్ డాక్టర్ బి గీతా వాణి వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్మూర్ సురేష్ పాల్గొనగా ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల నుంచి వి వెంకటా చలపతి సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ వై అనిల్ సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ విప్రో కే ప్రసన్న జూనియర్ ఆండ్రాయిడ్ డెవలపర్,వై బంగారు బాబు ఆండ్రాయిడ్ డెవలపర్ పాల్గొన్నారు.

హంద్రీనీవా జలాలను వైయస్సార్ జలాశయంకు తరలిస్తే

తాగునీటి పరిష్కారం: చైర్మన్

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానంగా 6వ వార్డు కౌన్సిలర్ శారదమ్మమాట్లాడుతూ.. హంద్రీనీవా జలాలను వైయస్సార్ జలాశయంకు తరలిస్తే శాశ్వతంగా పలమనేరులోని ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆమె తెలిపారు. అనంతరంకౌన్సిలర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... పట్టణంలో ఉన్న బేకరీలలో నాణ్యత లేదని వారు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో దోమలు విపరీతంగా ఉండడంతో ఫాగింగ్ చేయాలని తెలిపారు. అనంతరంకౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్ మాట్లాడుతూ... గుడియాత్తం రోడ్డు కార్నర్ లో కాలువ సమస్య పరిష్కరించాలని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ... శివాలయం వద్దఅయ్యప్ప స్వాములు ప్రతిరోజూదేవస్థానానికివచ్చి వెళుతుంటారు. అక్కడ రోడ్డుకు ఇరువైపులా పూల దుకాణాల వ్యాపారస్తులు విక్రయించడంతో వచ్చి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయనితెలిపారు. అనంతరం కౌన్సిలర్ కోదండరామయ్య మాట్లాడుతూ... కౌన్సిలర్ సభ్యులు ఏదైనా సమస్య అధికారులకు తెలిపితే వాటిని తక్షణమే పరిష్కరించాలనికోరారు. మున్సిపాలిటీ కి సంబంధించిన కాలువల సమస్య ఆర్ అండ్ బి వారికి తెలపాలని కమిషనర్ చెప్పడంతో మన స్థలంలో ఉన్న కాలువల నిర్మాణంచేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్లుఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశం

విశాలాంధ్ర -చిత్తూరు: ఎస్.సిఎస్.టి అత్యాచార నిరోధక చట్టం అమలు సఫాయి కర్మాఛారీ చట్టం అమలుపై జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశమును శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే సమావేశ మందిరంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

మోహిత్‌ను ఆశీర్వదించండి

- తండ్రికి తగ్గ తనయునిగా మీ అందరికీ సేవ చేస్తాడు

- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"గత పదేళ్లుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా చంద్రగిరి ప్రజలు ఆదరించారు.. ఆయన కూడా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని భయంతో ఎక్కడా ఎవ్వరికీ హాని చేయకుండా అందరికీ మంచి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అన్ని రకాలుగా అండగా నిలిచారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ నిలబడ్డారు. తండ్రకి తగ్గ తనయునిగా వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ప్రజా సేవకై వచ్చిన మోహిత్ ను మీ బిడ్డగా భావించి ఆశీర్వదించండి.. మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తాడు.. "అంటూ చెవిరెడ్డి లక్ష్మీ ప్రతి గడపలో విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయతీ శేషాద్రి నగర్ ప్రాంతంలో గురువారం గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామదేవతలకు పూజ చేసిన ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి చేసిన సాయం, జగనన్న సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసా గాలంటే మరోసారి మోహిత్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామంలోని మహిళలు ఆమె వెన్నంటి నడుస్తూ స్వచ్ఛందంగా మోహిత్ రెడ్డి విజయానికి తమ మద్దతు తెలియజేశారు. చెవిరెడ్డి బిడ్డను తమ కుటుంబ సభ్యునిగా భావించి తప్పకుండా గెలిపిస్తామని పలువురు వృద్ధులు, మహిళలు బహిరంగంగా ఆమెకు మాట ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథ కాలు అందాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి తప్పకుండా విజయం సాధిస్తారని, అందుకు తమవంతు బాధ్యతగా తాము కూడా ప్రచారంలో పాల్గొంటా మని పలువురు యువత చెవిరెడ్డి లక్ష్మీ వెంట నడవడం విశేషం. కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అందరినీ సమానంగా చూసుకునే చెవిరెడ్డి వంటి నాయకుడు తమకు దొరకడం అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అంగన్వాడీలు

విశాలాంధ్ర- చిత్తూరు: అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గురువారం పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 17వ రోజు సమ్మె సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి నిర్లక్ష్య వైఖరికి మొండివైఖరికి వ్యతిరేకంగా చిత్తూరులోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పోస్ట్ ఉద్యమాన్ని చేపట్టి నిరసన తెలిపారు ఈ కార్యక్రమానికి ఏఐటియుసి సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కే ప్రభావతి, కే సుజిని, బుజ్జి, అరుణ, నాయకత్వం వహించారు ఈ సందర్భంగా కే సుజిని కే ప్రభావతి , ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే .రమాదేవి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేటి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాజకీయ వేధింపులు, అధికారుల వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘాల నాయకత్వాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికా రులు చర్చలకు ఆహ్వానించి చర్చించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ ఆందోళనలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర, గోపీనాథ్, మణి ,అంగన్వాడి వర్కర్లు , హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

200 సెల్ ఫోన్లు రికవరీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా పోలీసు వారి చాట్ బాట్ పోర్టల్ ద్వారా రెండు వందల సెల్ఫోన్లను రికవరీ చేసినట్లు చిత్తూరు క్రైమ్ సీఐ భాస్కర్ తెలిపారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లో ఇటీవల సెల్ఫోన్లో చోరీకి గురైనట్లు ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. దీంతో జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన చాట్ బాట్ పోర్టల్ ద్వారా 200 సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్టు వివరించారు. వీటి విలువ సుమారు 40 లక్ష వరకు ఉండిందని తెలిపారు.

తిరుమలలో వైభవంగా ప్రణయ కలహ మహోత్సవం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి ఆలయంలో గురువారం ప్రణయ కలహ మహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహొత్సవం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకీ ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకీపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందా - స్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో నందకిషోర్, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసిప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బోయకొండ హుండీ ద్వారా ఆదాయం రూ.నలభై ఆరులక్షలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు నేడు హుండీ లెక్కింపు జరిగినది.యాభై రోజులకు గాను నగదు 46,04,427 రూపాయలు,బంగారం 52 గ్రాములు,వెండి 480 గ్రాములు ,విదేశీ కరెన్సీ ఒకటి వచ్చింది.అలాగే రణబేరి గంగమ్మ దేవస్థానం ఆదాయం 34,850 వచ్చింది.హుండి లెక్కింపు బోయకొండ దేవస్థానం పాలక మండలి చైర్మన్ వి.నాగరాజ రెడ్డి ఆద్వర్యం లో జరిగినది.సదరు హుండి లెక్కింపునకు దేవస్థానం దర్మకర్తల మండలి సభ్యులు రాం దాస్ ,రాజేష్,భారతి,హైమావతి,రెడ్డెమ్మ ఆలయ ప్రధాన అర్చకులు ,ఆలయ ఈ ఓ చంద్రమౌళి,,గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహక అధికారి సుబ్రమణ్యం నాయుడు,చౌడేపల్లి పోలీసులు,ఇండియన్ బ్యాంకు సిబ్బంది,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.ఇండియన్ బ్యాంకు పుంగనూరు వారు కౌంటింగ్ మిషన్లు రెండు విరాళంగా ఇచ్చారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్థలం కబ్జా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్థలం కబ్జా చేస్తున్నారు. రాత్రికి రాత్రే కళాశాల స్థలం చదును చేయడం చర్చనీయాంశంగా మారింది. కబ్జాదారుల నుంచి కాపాడుకోలేక కళాశాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీవిద్యా ప్రకాశనంద బాలికల జూనియర్ కళాశాలకు 1995లో అప్పటి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో అయ్యలనాడు చెరువులోని సర్వే నంబర్ 185/12లో 6.67 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ కళాశాలను నిర్మించారు. అయితే నాబార్డు నిధులతో కొత్త భవనాలు కూడా నిర్మించారు. ఇక్కడ స్థలంలో కొందరు కబ్జాదారులు గతంలో కట్టివేయడంతో ఆగ్రహించిన విద్యార్థినులు నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేశారు. ఇక మరికొందరు నాయకులు పేర్లు చెప్పి దర్జాగా కబ్జా చేసుకోడం పరిపాటిగా మారిపోయింది. మరికొందరు కబ్జాదారులకు ఈస్థలం వరంగా మారడంతో రాత్రికి రాత్రే కట్టడాలు నిర్మించేస్తున్నారు. ఇక కొందరు సంఘం కోసం భవనాలు నిర్మించుకుంటామంటూ... తీరా నిర్మించేశాక ఇల్లుగా మార్చుకుంటున్నారు. తాజాగా బుధవారం రాత్రి కళాశాల ప్రాంగణంలో కొందరు కబ్జారాయుళ్ళు స్థలాన్ని చదును చేయడంతో గురువారం కళాశాలకు వచ్చిన ప్రిన్సిపల్ సుధాకర్ గమనించి రెవెన్యూ, పోలీసు అధికారులకు పిర్యాదుచేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ప్రహరీగోడ కట్టడం ఒక్కటేమార్గం. దీనికి నిధులు రూ.లక్షల్లో వెచ్చించాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు కూడా తమ సర్వేయర్లతో సర్వేచేయించి పూర్తిస్థాయి కళాశాల విస్తీర్ణం ఇదేనంటూ స్కెచ్ ఇచ్చారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ఇక్కడి ప్రాంగణంలోనే వసతిగృహాలు నిర్మించినట్లయితే బాగుంటుంది. ఈ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఉన్నస్థలాన్ని అయినా కాపాడుకో వాల్సిన అవసరం తమపై ఉందంటూ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ శతవిధాల ప్రయత్నిస్తున్నాకూడా కబ్జాదారులు రాత్రికి రాత్రే స్థలాన్ని కబ్జాచేసి నిర్మించుకుంటున్నారు. ఇది కబ్జాదారులకు వరంగా మారుతోంది. స్థలాన్ని కాపాడుకోవాలంటే ప్రహరీగోడ కట్టడం... ఇదే ప్రాంగణంలో వసతి గృహాలు నిర్మించి సకల సదుపాయాలు కల్పించడం తప్ప వేరే మార్గం లేదు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఓం శక్తి భక్తులకు ఉచిత వస్త్రములు మరియు ప్రయాణంకు

ఉచిత బస్సులు పంపిణీ చేసిన జి.జే.ఎం ట్రస్ట్

విశాలాంధ్ర-గుడిపాల: ఓం శక్తి మేల్మరువత్తూర్ యాత్రకు ఉచిత బస్సుల సదుపాయం కల్పించిన జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురజాల జగన్ మోహన్‌బుధవారం 28 డిసెంబర్, గుడిపాల మండలంలోని ఎవిల్ పురం పంచాయతి కైదుగాని కండిగ మరియు కుప్పిగానిపల్లి పంచాయతి బుచ్చన్న కండిగ గ్రామాల్లో గల 165 మంది ఓం శక్తి భక్తులకు ఓం శక్తి మేల్మరువత్తూర్ యాత్రకు వెళ్లి రావుటకు భక్తులకు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ తరపున సంస్థ చైర్మన్ గురజాల జగన్ మోహన్ గారు 3 ఉచిత బస్సులను ఏర్పాటు చేసారు, సంస్థ నిర్వాహకులు గురజాల జగన్ మోహన్ గారి తండ్రి గురజాల చెన్నకేశవులు గారు యాత్రకు వెళ్ళు మహిళలకు చీరలను ఉచితంగా పంపిణీ చేసి బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు, కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని మన్నూరు గ్రామం లో రిలయన్స్ ఫౌండేషన్ సహకారం తో బాలాయపల్లి పశు వైద్యాశాల డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 310 గొర్రెలు, మేకలకు , 35 ఆవులు గేదెలకు , 20 దూడలకు నట్టల నివారణ, గొర్రెలు కు నోటి పుండ్లు,నీలి నాలుక ,కు నిర్ధారణ పరీక్షలు చేసి వైద్యం చేశామన్నారు.ఆవులు, గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించి రిలయన్స్ ఫౌండేషన్ సహకారం తో ఉచితంగా మందులు సరఫరా చేశామన్నారు.పాడి రైతులకు పశువుల ఆరోగ్యం పైన తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించమన్నారు . ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ సపోర్టర్ వెంకటరమణ , ఏహెచ్ఏ వంశీ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు సమాజ పురోగతికి ప్రతిబంధకాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాలు సమాజ పురోగతికి ప్రతిబంధకాలని ప్రగతి సంస్థ డైరెక్టర్ కేవీ రమణ అన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం ప్రగతి సంస్థ, జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా బాల్యవివాహ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి డైరెక్టర్ కేవీ రమణ మాట్లాడుతూ... బాల్య వివాహం అనే అంశం మన దేశంలో లోతుగా ఉన్న అతి పురాతన సమస్యని చెప్పారు. దేశ వ్యాప్తంగా కౌమార బాలికల జీవితాలపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని వాపోయారు. బాల్య వివాహాలు బాలల హక్కులను ఉల్లంఘించడమే కాక, మొత్తం సమాజం పురోగతికి, అభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జయలక్ష్మి, వన్ టౌన్ సిఐ అంజూ యాదవ్, సీడీపీఓలు శాంతిదుర్గ, కృష్ణమంజరి తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని న్యాయవాదులు బైక్ ర్యాలీ

- శ్రీకాళహస్తి ఆర్డీఓ, ఎంఆర్ఓలకు వినతి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : భూహక్కు చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ న్యాయవాదులు శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణం నుండి శ్రీకాళహస్తి ఆర్డిఓ, ఎంఆర్ఓ కార్యాలయాలకు బైక్ ర్యాలీ చేపట్టి తమ నిరసనను తెలిపి అనంతరం ఆర్డీఓ, ఎంఆర్ఓలకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూహక్కు చట్టం వెంటనే రద్దుచేయాలని కోరారు. ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు తమ భూమిపై హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ చట్టం అమలు పరచడం వలన సామాన్యుడు తమ సొంత భూమిని నిరూపించుకోవాలంటే హైకోర్టుకు వెళ్ళాసిన పరిస్థితి ఏర్పడుతుందని, దీనివలన వ్యయ ప్రయాసలు కలిగి ప్రజలు, రైతులు నానా ఇబ్బందులకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఈ భూహక్కు చట్టాన్ని రద్దు చేసేవరకు ప్రజలు, రైతుల పక్షాన న్యాయవాదులు నిలబడి పోరాటాలు చేస్తామన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం

: మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్

ఘనంగా గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సదస్సు

విశాలాంధ్ర – గూడూరు : తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో గురువారం గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సదస్సు ఆ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్. జమాలుల్లా అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, జెడ్పీటీసీ ఊటుకూరు యామినిలు, విశిష్ట అతిథిగా ఆర్టీఓ గంగవరపు ఆదినారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా రూరల్ సిఐ దశరథరామారావు, శ్రీయా రియల్ ఎస్టేట్ ప్రతినిధి బాలాజీ, తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంట శ్రీనివాసుల రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్.కాలేషా, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఆహ్వానితులు ప్రింట్ మీడియా అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి చేతుల మీదుగా జర్నలిస్టులకు 10 లక్షలు రూపాయలు భద్రతతో పోస్టల్ ప్రమాద భీమా కార్డులను అందించారు. తొలుత దివంగతులైన జర్నలిస్టులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధులన్నారు. వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తూ విలువలకు పెద్ద పీట వేయాలన్నారు. పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. గూడూరు అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా అన్ని రాజకీయ పార్టీలకు వార్తలు రాయడంలో సహకరించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ కు 50 వేల రూపాయలను తన సొంత నిధులను ఇస్తామని సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. ఈ హామీ ప్రకటించడం తో ఆయనకు ప్రింట్ మీడియా అసోసియేషన్ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జర్నలిజంలో కొనసాగుతున్న పాత్రికేయ మిత్రులను అందరినీ గౌరవించుకునేలా అసోసియేషన్ నిర్మాణం చేపట్టడం అభినందించదగిన సంస్కృతి అన్నారు. గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జమాలుల్లా సభాధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఉడతా శరత్ యాదవ్ వందన సమర్పణతో సదస్సు ముగిసింది. జామాలుల్లా, మీజూరు మల్లికార్జునరావు, శరత్ యాదవ్ లు మాట్లాడుతూ గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరుల ఐక్యత, పత్రికా విలేఖరుల హక్కుల సాధన, విలువలు పరిరక్షణ, సంక్షేమమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందని ఉద్ఘాటించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన కనుమూరు హరిచంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కనుమూరు హరిచంద్రారెడ్డి, బత్తిని విజయ్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అసోసియేషన్ ప్రతినిధులు నివాళులు అర్పించారు. అదేవిధంగా దివంగత జర్నలిస్ట్ లకు నివాళు లు అర్పించి స్మరించుకున్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా విలేకరులకు ప్రమాదబీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, శ్రేయ రియల్ ఎస్టేట్ లిమిటెడ్ మేనేజర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంట శ్రీనివాసులురెడ్డి, టీడీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీం, ఇజ్రాయెల్ కుమార్, పల్లి కోటేశ్వరరావు, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, పూల చంద్రశేఖర్, రోటరీ క్లబ్ పాస్ట్ గవర్నర్ కొణిదెల మునిగిరీష్, అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్, సీపీఐ నాయకులు షేక్ కాలేషా, సీపీఆర్. కుమార్, ఎంబేటి చంద్రయ్య, బీసీ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్, వైసీపీ నాయకులు జీ. జలీల్, బట్టా గోపి, కాంగ్రెస్ నాయకులు మోదూరు శ్రీనివాసాచారి, మైనారిటీ నాయకులు జిలానీబాషు, ఆర్ఎస్కే జిలానీ, ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సీహెచ్. సునీల్ కుమార్, శివలతోపాటు, వివిధ పత్రికలు, మీడియా ఛానెళ్ల మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోపై జనసేన ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోపై జనసేన నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. 27 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన ఇన్‌ఛార్జి వినుత కోట ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోట శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీకాళహస్తి మండలం రామాపురం పంచాయతీ లోని రామాపురం, రామాపురం హరిజనవాడ, రామాపురం ఎస్‌టి కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధు రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో డ్రైనేజ్ కాలువలు, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్యం, త్రాగు నీరు లేక కి. మీ వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం అని మహిళలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, గ్రామంలో జనసైనికులు బాలకృష్ణ, ప్రసన్న కుమార్, హర్ష వర్ధన్, నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, శారద, లక్ష్మి, రాజ్య లక్ష్మి, పేట చంద్ర శేఖర్, చిరంజీవి, సురేష్, గురవయ్య, చిన్న మునయ్య నిరీష్, వినోద్ కుమార్ జనసైనికులు దినేష్, హేమంత్, బబ్లూ, గోపి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బహీనవర్గాలకు ఆదరణ కోసం పుట్టిందే భారత జాతీయ కాంగ్రెస్

---- డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ----

విశాలాంధ్ర – తిరుపతి రూరల్ : 1885 వ సంవత్సరం 28 డిసెంబర్ రోజున బ్రిటీష్ ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం కోసం పోరాటంలో భాగంగా బడుగు బహీనవర్గాలకు అండగా ఉంటూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందని డీసీసీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు సాధించి పరిపాలనలో భాగం అవబోతుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి యాదవ్ మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలు కలకాలం సాగవని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి, పీసీసీ పరదేశి ,దిలీప్,హుమేశ్ ,సుదర్శన్ స్వామి,సాయి, నాగరాజు,గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు మానుకోవాలి

-ఏఐటీయూసీ నేత వైఎస్ మణి

విశాలాంధ్ర– శ్రీకాళహస్తి: అంగన్వాడీల సమ్మె విషయంలో ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు మానుకోవాలని ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి వైఎస్ మణి హితవు పలికారు. శ్రీకాళహస్తిలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు గురువారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ... ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెపై తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. దీనివలన ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి ప్రయోజనం చేకూరదన్నారు. అంగన్వాడీల సమ్మె చాలా న్యాయమైందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా జీతం, గ్రాట్యుటీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ పోరాటానికి ప్రజల మద్దతు ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి బేషజాలకు పోకుండా ఇప్పటికైనా సమ్మె పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమ%శీలో ఏఐటీయూసీ నాయకులు మోహన్ రెడ్డి, మురళి, కార్తీక్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర – పాకాల : తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం పాకాల మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మద్దినాయనపల్లి మాజీ సర్పంచ్ దనమ్మ భర్త లోకనాథం కర్మ క్రియల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఊట్ల వారి పల్లికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త సూరి భార్య చాముండేశ్వరి సీమంతం కార్యక్రమంలో పాల్గొని పండంటి బిడ్డకు జన్మకు జన్మనివ్వాలని ఆమెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జనసేనలోకి ఆదికేశవులు నాయుడు మనవరాలు చైతన్య

విశాలాంధ్ర-తొట్టంబేడు: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు మనవరాలు... శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్య నాయుడు కోడలు చైతన్య లలితాంబిక జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆమె పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా ఈమెకు పార్టీ కండువా కప్పి జనసేనలోకి సాదరంగా ఆహ్వానించారు. డీకే ఆదికేశవులు నాయుడు కుమార్తె తేజస్విని కుమార్తె చైతన్య. ఈమె తొట్టంబేడు మండలం దిగువ కొణతనేరికి చెందిన శ్రీకాళ హస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యనాయుడు కుమా రుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడును వివాహం చేసుకుంది. చైతన్య చాలా కాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈమె భర్త డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు కొంతకాలంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరి స్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చైతన్య లలితాంబిక జనసేన పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర – కార్వేటినగరం : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో శ్రీరంగరాజ పురం మండలం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఒడ్డుపల్లి దళితవాడలోగురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 20 24 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రి చేయడం ఖాయమని అన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో అవినీతి అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఈ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలోవేమన నాయుడు, యూనిట్ ఇంచార్జ్ నిరంజన్ రెడ్డి, బూత్ కన్వీనర్ రాజేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు హైదర్ భాష, డేటా అనాలసిస్టపన్ కుమార్,యువత మేనాటి లోకేష్,టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపాలెంలో ఆంధ్ర ఆడుదాం క్రీడలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని కొత్తపాలెం గ్రామంలో గురువారం ఆడదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొత్తపాలెం సర్పంచ్ మాట్లాడుతూ, కే.సుబరత్నమ్మ ,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఇది అందరి ఆట కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయి లో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర 'ఇది అందరి ఆట' లో నిర్వహించే ఆటలు క్రికెట్, కోకో, వాలీబాల్, కబడ్డీ, బ్యాట్ మెటన్, ఆటలను నిర్వహించడం,జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ ఆటలో పాల్గొనేందుకు ఉత్సాహాన్ని చూపిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ స్థాయిలో నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు కే హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ దేవత సంజీవయ్య, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర – కార్వేటినగరం: ప్రభుత్వ అక్రమ నిర్మాణాలు చేపడ్తే చర్యలు తప్పవని మండల తహశీల్దార్ రవికుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని వడ్డిఇండ్లు గ్రామం వద్ద కొందరు రోడ్డుపై నిర్మాణం చేసి అక్రమ కట్టడాన్ని తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వడ్డిండ్ల గ్రామానికి చెందిన వ్యక్తి నాలుగు రోడ్ల కూడలిలో రాక పోకలకు ఇబ్బంది కలిగే విధంగా ఏలాంటి సమాచారం లేకుండా ఆక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని తొలగించినట్లు తహసీల్దార్ తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో నిబంధనలను ఉల్లంగించి అక్రమనిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రెడ్డెప్ప, వీఆర్వో గోపి, విలేజ్ సర్వేయర్ చరణ్ తేజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌటిల్యలో ఆల్ ఇండియా క్యాట్ టాపర్లుకు అభినందన

విశాలాంధ్ర – తిరుపతి : ఈ రోజు (డిసెంబర్ 28) తిరుపతి ఎమ్. ఆర్. పల్లి వద్ద వున్న 'కౌటిల్య ఇన్స్టిట్యూషన్ ' లో జాతీయ స్థాయి పరీక్ష 'క్యాట్ '(కామన్ అడ్మిషన్ టెస్ట్) రిజల్ట్ లో ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకి అభినందన కార్యక్రమం జరిగింది. ఈ ఫలితాలు డిసెంబర్ 21 న విడుదల అయ్యాయి. ఈ ఫలితాలలో కౌటిల్య కి చెందిన దాదాపు 10 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ విద్యార్థులు 'కౌటిల్య' లో క్యాట్ కు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొన్నారు. వీరిలో సియాద్రి చక్రధర్ (ఐ.ఐ.టి.-తిరుపతి) కి ఆంధ్ర ప్రదేశ్ లో టాప్ స్కోర్ – 98 .93 పెర్సెంటైల్ సాధించాడు. ఇతని తండ్రి ఎస్.వెంకట చలపతి, ఆర్.టి.సి లో కండక్టర్ గా పని చేస్తున్నారు. వీరితో పాటు ఎమ్.గౌరీ శంకర్ రెడ్డి (ఎస్.వి.అగ్రికల్చర్ కాలేజీ)కు 93.46 స్కోర్ ,కె. రిషి వర్ధన్ (ఆర్.సి.రెడ్డి డిగ్రీ కాలేజీ) – 90.65 , కె. సాయి కిరణ్ రెడ్డి – 84 .87 (గాయత్రీ డిగ్రీ కాలేజీ), సి.భవ్య శ్రీ నిషిత–84 .50 (ఎస్.వి.సి.ఈ కాలేజీ), అగిరాల హేమ చంద్ర – 82 .29 (అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీ), సుమ లహరి (ఎస్.వి. అగ్రికల్చర్ కాలేజీ)– 80.25 , బి.జెనిస్ (పద్మావతి మహిళా యూని వర్సిటీ)– ఎన్.మ్యాట్ ఎగ్జామ్ లో 220 స్కోర్స్ సాధించారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి పెర్సెంటైల్ స్కోర్స్ సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు వారి విజయానికి దోహదపడిన 'కౌటిల్య' ఫ్యాకల్టీ కు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ క్యాట్ పరీక్షను ఐ.ఐ.ఎమ్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్)– లక్నో చే నవంబర్ 26 , 2023 న దేశవ్యాప్తంగా 375 సెంటర్స్ లో నిర్వహించగా 2 ,88000 (రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల) మంది విద్యార్థులు రాసారు. ఈ 'క్యాట్' అనేది ఇండియా లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక 21 ఐ.ఐ.ఎం.(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్) కాలేజీ లలో, ఐ.ఐ.టి లలో మరియు టాప్ బిజినెస్ స్కూల్స్ లో ఎం.బి.ఏ చేయటానికి అర్హత పరీక్ష. ఈ కాలేజీ లలో చదివిన వారికి సాధా రణంగా లక్ష నుండి కోటి రూపాయల వరకు కూడా వార్షిక వేతనాలు లభించే అవకాశం ఉంటుంది .శ్రీధర్ (డైరెక్టర్, కౌటిల్య, తిరుపతి)గత 15 సంవత్సరాలుగా క్యాట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకి, కౌటిల్య లో ఐ.ఐ.ఎం లు మరియు బిజినెస్ స్కూల్స్ నిర్వహించే ఇంటర్వ్యూ, రాత పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్ కోసం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము. దీని ద్వారా క్యాట్ లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఐ.ఐ.ఎం లు నిర్వహించే తదుపరి సెలక్షన్ టెస్ట్ లలో సులభంగా విజయం సాధించి అడ్మిషన్స్ సాధిస్తున్నారు.

జె.సి. శుభం బన్సల్ను సత్కరించిన వి.ఆర్.ఓ. అసోసియేషన్

విశాలాంధ్ర – రేణిగుంట : జె.సి. శుభం బన్సల్ను వి.ఆర్.ఓ. అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షుడు జి . చెంగ్రల్రాయులు ఆధ్వర్యంలో వి.ఆర్.ఓ. లు సత్క రించారు. తిరుపతి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్గా గురువారం బాధ్యతలు చేపట్టిన శుభం బన్సల్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో స్వాగత సుమాంజలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ , వి.అర్. ఓ. లు హేమంత్, భాస్కర్, హరి, చంద్రబాబు, విజయ్, ముని, భాస్కర్, సుమన్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14 కేటగిరీకి ఎంపికైన సదుం విద్యార్థి

విశాలాంధ్ర – సదుం : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేషనల్ ఇంటర్ మీడియట్ అండర్ 14 క్యాటగిరి క్రింద బి. ధరణి 8 బి సెక్షన్ జెడ్ పి హెచ్ సదు ఆథల్టిక్స్ విభాగ లో జాతీయ స్థాయికి ఎంపికైన తదుపరి గుజరాత్ లో జరుగు జాతీయ పోటీలలో పాల్గొంటారు. ప్రధాన ఉపాధ్యాయులు సిబ్బంది మరియు పిడి టీచర్ కృష్ణకుమార్ రెడ్డి ప్ర వీణ్ అభినందించారు బోర్డు జంప్, హై జంప్ 60 మేటర్స్ రనింగ్ లో పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఆత్మహత్య..!

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూద నరెడ్డి ముఖ్య అనుచరుడు రవి (35) తన స్వగృ హంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నా డు. అప్పుల బాధతోనే రవి ఆత్మహత్య చేసుకు న్నాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రవి ఆత్మహత్య శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకా ళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన రవి సుమారు దశాబ్ద కాలంగా బియ్య పు మధుసూదనరెడ్డికి ముఖ్య అనుచరునిగా ఉండేవాడు. 2109లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం... వైసీపీ అధికారంలోకి రావడంతో రవికి కాలం కలిసొచ్చింది. రవిని తిరుమలలో తన పీఆర్వోగా అవకాశం కల్పిస్తూ బియ్యపు మధుసూదనరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రవి సుమారు నాలుగేళ్ల పాటు తిరుమలలో పీఆర్వోగా పని చేశారు. రవి తిరుమలలో పీఆర్వోగా పని చేసే సమయంలోనే శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని పానగల్ వద్ద భారతీ నగర్ లో విలాసవంతమైన ఇంటిని నిర్మించుకున్నాడు. రవికి భార్య, కుమా రుడు ఉన్నారు. రవి భార్య శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తోంది. రవి నూతనంగా నిర్మించిన ఇంటిలోకి ఇటీవలనే కాపురం మార్చాడు. ఇదిలా ఉండగా రవికి ఏ కారణంగానో తిరుమలలో పీఆర్వో బాధ్యతలు లేకుండా అధికార పార్టీ నేతలు చేశారు. ఆయన స్థానంలో వేరే వ్యక్తికి తిరుమల పీఆర్వో బాధ్యత ఇచ్చారు. దీంతో రవి ఆదాయ వనరులు కోల్పోయాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు భారంగా మారాయి. అధికార పార్టీ నేతలు కూడా సుమారు ఆరు మాసాలుగా అతనిని దూరంగా ఉంచారు. ఈ కారణాలతో రవి తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతూ వచ్చాడు. ఆ తరువాత ఏం జరిగిందో కానీ బుధవారం రాత్రి పొద్దు పోయాక తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసి ంది. రవి ఆత్మ హత్యకు తగిన కారణాలు తెలియడం లేదు. ఈ ఘటనపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. కాగా ఆత్మహత్య సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకె ళ్లారు. పోస్టు మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. అదేవిధంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రవి మృతిపై విచారణ జరపండి: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రైవేటు పీఏ రవి ఆత్మహత్యపై విచారణ జరపాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు. ఆత్మహత్య చేసుకున్న రవి స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మసూదనరెడ్డికి పీఏగా ఉంటూ తిరుమలలో దర్శనాలు చేయించే వాడన్నారు. ఇటీవల ఆయనకు ఎమ్మెల్యే బియ్యపు మధుతో విభేదాలు వచ్చాయని సుధీర్ రెడ్డి ఆరోపించారు. రవిది హత్యా లేక ఆత్మహత్యా పోలీసులు తేల్చాలని బొజ్జల సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. రవికి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డి కి మధ్య జరిగిన వివాదంలో ఆయన హత్య అయి ఉండవచ్చని సుధీర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. పార్టీలకు సంబంధం లేకుండా రవికి న్యాయం చేయాలని సుధీర్ రెడ్డి డిమాండు చేశారు.

వైఎస్ఆర్‌సీపీలోకి.. టిడిపి వలసల పరంపర

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రజల పట్ల చూపుతున్న ఆదరణ, పార్టీ సిద్ధాంతాలు మెచ్చి వైఎస్ఆర్‌సీపీ లోకి టిడిపి నుంచి వలసల పరంపర కొనసాగుతోంది. తిరుపతి రూరల్ మండలం సి.మల్ల వరం ముస్లిం పేటకు చెందిన టీడీపీ మైనారిటీ సెల్ నాయకులు స్వచ్ఛందంగా వైఎస్ఆర్‌సీపీలో చేరారు. గురువారం తుమ్మలగుంటలోని నివాసం వద్ద వారు తుడా ఛైర్మెన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాలూరు ముస్లిం పేటకు చెందిన టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు రమ్ జిత్, ఇతర నాయకులు బారేసా, నూరు బాషా, లాల, జిలానీ తదితరులు ఉన్నారు.తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఎందరో అభాగ్యులకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ముస్లింపేటలో ఏళ్లుగా స్మశాన వాటిక సమస్యకు సీసీ రోడ్లు, కంచె ఏర్పాటు చేశారని రమ్ జిత్ తెలిపారు. అలాగే ముస్లింపేటలో రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. అడిగిన వెంటనే సహకరించిన ఎమ్మెల్యేకి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొక్కల తిమ్మా రెడ్డి, సర్పంచ్ మొక్కల భారతి, మైనారిటీ సెల్ నాయకులు సుర్జిత్, సాహిల్ పాల్గొన్నారు.

"ఫిజియోథెరపీ" పరికరాలు వితరణ. విశ్రాంత ఉపాధ్యాయుడి దాతృత్వం

విశాలాంధ్ర - చంద్రగిరి: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సిహెచ్సి) లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉపయోగపడే ఫిజియోథెరపీ వైద్య పరికరాలను రిటైర్డ్ హిందీ పండిట్ సి. వెంకట రెడ్డి వితరణ చేశారు. ఏరియా ఆసుపత్రిలో ఫిజియోథెరపీ మిషన్ కొరకు సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి ఎదురు చూస్తున్న క్రమంలో ఎంపిటిసి మాదవరెడ్డి విషయం తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధిగా తన ప్రజల కోసం తనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువు చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎన్. నాగరాజ నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. ఆ మేరకు ఆయన ఫిజియోథెరపీ వైద్య చికిత్సలకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేసి గురువారం సూపరింటెండెంట్, ఫిజియోథెరపిస్ట్కు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మాదవరెడ్డి, నాగరాజు చొరవతో తనకు ఈ అవకాశం లభించినట్లు తెలిపారు. పది మందికి సేవ చేయాలన్న నా ఆలోచనకు మార్గం చూపారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబింధు, హెడ్ నర్స్ కళావతి, ఎంపిటిసి మాదవరెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు :ఎస్సై నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : మండల పరిధిలోని ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలుపుతు విలేకరుల సమావేశంలో ఎస్సై నాగార్జున రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. రానున్న కొద్ది రోజులలో నూతన సంవత్సర సందర్భంగా డిసెంబర్ 31 తేదీన రాత్రి మద్యం తాగి బైక్ నడపడం బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతల కొడుతూ బైకులను స్నేక్ డ్రైవింగ్ చేస్తూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తూ అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నాగార్జున రెడ్డి హెచ్చరించారు. రాత్రి 12 తరువాత కేకులు కట్ చేసిన దాన్సులు చేసిన మద్యం సీసాలతో బహిరంగంగా కనిపించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు అసభ్య ఫోటోలు పంపించిన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

టిటిడి ఉద్యోగుల ఇంటి పట్టాలపై సీఎం ఫోటో తొలగించాలి

బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్. ముని సుబ్రమణ్యం డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఉద్యోగులకు టిటిడి అందజేసిన ఇంటి పట్టాలపై ఒకవక్క శ్రీవారి ఫోటో మరోవక్క సీఎం జగన్ ఫోటో పెట్టడం పూర్తిగా ధర్మ విరుద్ధం, టిటిడి నిబంధనలకు వ్యతిరేకమని తక్షణం ముఖ్యమంత్రి ఫోటో తొలగించి కొత్త పట్టాలను ఇవ్వాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్. ముని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సీఎం చిత్రపటంతో కూడిన ఇంటి పట్టాలను టిటిడి ఉద్యోగులకు ఇవ్వడాన్ని నిరసిస్తూ గురువారం అలిపిరి వద్ద బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. టీటీడీ ఛైర్మెన్. ఈవోల తీరుకు నిరసనగా ఆందోళన చేస్తున్న బిజెపి నేతలను అలిపిరి పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్.ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలోనూ టిటిడి ఛైర్మెన్ గా పని చేసిన భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ నిబంధనలు, ప్రవర్తన నియమావళి తెలియదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భజన చేస్తూ, 2024 ఎన్నికల్లో తిరుపతి నుంచి పోటీ చేస్తున్న తన కుమారుడి విజయం కోసం టిటిడి ఉద్యోగులను ప్రసన్నం చేసుకోవడానికి పట్టాలను అందజేసి వాటిపై జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టడం హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీయడమే అన్నారు. ఇప్పటికే తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరుని తొలగించి కొన్ని పథకాలకు తన పేర్లు పెట్టుకున్న జగన్, నవరత్నాల పథకాల్లో తన పేరు ఫోటోలు పెట్టుకుని ప్రజలకు తానేదో మేలు చేస్తున్నానని భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. తాజాగా ఉద్యోగులకు పట్టాలు అందజేస్తే వాటిలో కూడా జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టడం హేయమైన చర్యని ఆయన మండిపడ్డారు..బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులకు అందించిన పట్టాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని అలాంటప్పుడు సీఎం ఫోటోలు ఉన్న పట్టాలను ఎలా ముద్రించి అందజేస్తారని ప్రశ్నించారు. హిందూ ధర్మాన్ని కాలరాచేలా వ్యవహరిస్తున్న టిటిడి తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీతో ప్రజల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - పుంగనూరు:మండలంలోని బండపల్లి నెక్కుంది గ్రామాల్లో నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది గ్రామాల్లో ఇంటింటా భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు గెలిపించుకుంటే ఈ భవిష్యత్తు గ్యారెంటీ అమలు కావడం జరుగుతుందని తద్వారా ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందడం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందన్నారు గత టిడిపి ప్రభుత్వంలో ఎలాంటి దుర్మార్గాలు దోపిడీలు కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని ప్రజలంతా స్వేచ్ఛగా జీవించడం జరిగిందన్నారు వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ చూసినా దాడులు దుర్మార్గాలు దోపిడీలు కబ్జాలు అక్రమ కేసులు పెట్టడం జరిగిందని తద్వారా అనేకమంది ప్రజలు వైసిపి నాయకుల దుర్మార్గాల వలన తీవ్ర ఇబ్బంది పడి వారి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం జరిగిందన్నారు అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే స్వేచ్ఛగా ప్రజలు జీవించాలంటే తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లో అధికారంలో తేవాలని అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలో టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుచున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆసూరి బాలాజీ నాయకులు సి.వి.రెడ్డి కుమార్ రెడ్డప్ప యాదవ్ వెంకటస్వామి రమణ రామానుజులు జనసేన పట్టణ అధ్యక్షులు గాజుల నరేష్ జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి రాయల్ నాయకులు పాము లారీ హరి నాయక్ బాలాజీ నాయక్ మరియు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మా ఉమ్మడి స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారు: వెంకటస్వామి నాయుడు

విశాలాంధ్ర - రేణిగుంట : మేము నలుగురు వ్యక్తులు ఉమ్మడిగా కొన్న స్థలాన్ని రాజకీయ అండదండలతో కబ్జా చేయాలని చూస్తున్నారని బాధితులు మీడియా ముందు వాపోయారు. గురువారం మంగళం శెట్టిపల్లి మార్గంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ బాధితులు మాట్లాడారు. ఈ సందర్భంగా స్థల భాగస్వామి వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ 1986లో తిరుమల నాగమ్మ నుండి మంగళం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబర్లు 108/9, 108/10లో గల ఎకరా మూడు సెంట్ల భూమిని కె. దామోదర్ నాయుడు, పి. శంకర నాయుడు, పి. రాజేంద్ర నాయుడు, కె. ఆనందమ్మ కలిసి కొనుగోలు చేశామ న్నారు. అప్పటినుండి మా స్వాధీన అనుభవంలో ఉన్న సదరు భూమిపై పులిచెర్ల మాజీ జడ్పిటిసి అశోక్, అతని బావమరిది అశోక్ లు కన్నేసి దౌర్జన్యంగా స్థలంలోకి ప్రవేశించే నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. సదరు స్థలంకు సంబంధించి రోడ్డు భూ సేకరణలో భాగంగా 34 సెంట్లు స్థలాన్ని కోల్పోయామని, ఇందుకు పరిహారం కూడా అందిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకి స్పందన కార్యక్రమం ద్వారా అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఎవరు చర్యలు తీసుకోకపోవడంతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారు స్థలంలోకి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రస్తుతం మాకు సంబంధించిన ఈ భూమిలో ప్రహరీ గోడల నిర్మాణం చేయడానికి సన్నాహాలు చేసుకుంటుంటే వారు అడ్డు తగులుతున్నారని, ఉన్నతాధికారులైన స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో స్థల భాగస్వాములు దామోదర్ నాయుడు, అనందమ్మ కుమారుడు అశోక్ పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర -పాకాల : హిందూ ధర్మాన్ని కాపాడడం ప్రతి ఒక్క హిందువు బాధ్యత అని లలిత పీఠాధిపతులు స్వరూపానంద స్వామి తెలిపారు. గురువారం రైల్వే కాలనీలోని కోదండ రామాలయం ఆవరణలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూధార్మిక సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వరూపానంద స్వామి మాట్లాడుతూ హిందూ ధర్మం చాలా గొప్పదని ప్రపంచీకరణ పెరిగిన నేపథ్యంలో హిందూ ధర్మం క్రమేనా అంతరించిపోయే అవకాశం ఉన్నదని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పైన ఉందన్నారు. ప్రతి గ్రామంలో ధార్మిక చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ జిల్లా కార్యదర్శి రమాదేవి సుబ్రమణ్య స్వామి దేవస్థానం ఛైర్మెన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ బాల శంకర్, సబ్ డివిజన్ కన్వీనర్లు జయరామయ్య, రాజ , వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ

సైకిల్ ఎక్కనున్న సైకం జయచంద్ర రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: సివిల్ సప్లయర్స్ మాజీ ఛైర్మెన్, బిజెపి నెల్లూరు కో ఆర్డినేటర్ సైకం జయ చంద్ర రెడ్డి సైకిల్ ఎక్కనున్నారు. బెంగళూరులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో మాజీ సిఎం నారా చంద్ర బాబు నాయుడును ఆయన గురువారం కలిసారు. తన సొంత సామాజిక వర్గం లో మంచి పట్టు, విజన్ ఉన్న నాయకుడు సైకం జయచంద్ర రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో తెదేపా పార్టీ ఊపు అందుకోనుంది. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని సైకం స్పష్టం చేసారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

వైయస్ ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం ఎస్సీ కాలనీలో నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన జి.మని ప్రసాద్ కుటుంబ సభ్యులకు గురు వారం వైఎస్ఆర్ బీమా సొమ్ము రూ.10వేలు అందజేశారు. వైసీపీ నాయకుడు ఉన్నం వాసుదేవ నాయుడు ఈ సొమ్మును బాధిత కుటుంబానికి అందించారు. బీమా రూ.లక్ష మంజూరైందని... దహన ఖర్చులు రూ.10వేలు పోను మిగతా సొమ్ము బాధితుని భార్య ఖాతాలో బ్యాంకు ద్వారా జమ అవుతుందని సచివాలయం అధికారి మనోజ్ తెలియజేశారు. కాగా మండల వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు తన వంతుగా రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మణి, సచివాలయం అధికారి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉత్సాహం కల్పించడమే ఆడుదాం.. ఆంధ్ర లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: యువతకు ఉత్సాహాన్నికల్పించి, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఆడు... ఆంధ్ర క్రీడల లక్ష్యమని ఎంపీపీ లత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ క్రీడలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులు, యువత విద్యాభ్యాసంలో వత్తుళ్ల గురికాకుండా వారిలో మానసికోల్లాసాన్ని కల్పించడానికి 45 రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థుల కలసి వాలీబాల్ ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ ఈవో పీఎస్ మణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ వద్ద భద్రత పకడ్బందీగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు: ఈవీఎం గోడౌన్ వద్ద భద్రత పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ ...ఎన్నికల ఈవీఎం గోడౌన్ వద్ద పకడ్బందీ గా భద్రత నిర్వహించాలని తెలిపారు. 24 గంటలు సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గోడౌన్ లోని ఈవీఎం లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజ శేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ బ్యూలా , సిబ్బంది ఉమాపతి, మనోజ్‌లు పాల్గొన్నారు.

ఫించన్లు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూతపై దిశానిర్దేశం

విశాలాంధ్ర – తిరుపతి : తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి సామాజిక ఫించన్లు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వర్చువల్ విధానం ద్వారా దిశా నిర్దేశం చేసిన గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి, జెసి శుభం బన్సల్, ఎంఎల్సి సిపాయి సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పథక సంచాలకులు జ్యోతి, సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జాయింట్ కలెక్టర్ -

విశాలాంధ్ర –చిత్తూరు: క్షేత్ర స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూడాలని కాల్ సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ గురువారం ఉదయం కలెక్టరేట్ లోని జ్యోతిరావు పూలే భవనంలో కాల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తితో పాటు మానసిక నైపుణ్యాన్ని పెంచేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని వయస్సు ల వారి కోసం నిర్వహించడం జరుగుతోందని ఈ కార్యక్రమం మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు కాల్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది వారికి కేటాయించిన మండలాలలో షెడ్యూల్ ప్రకారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించబడుతోందా లేదా అని గుర్తించాలని అలా ఆ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం ప్రారంభమైన వెంటనే ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఆ పోటీలకు సంబంధించి ఫలితాలను కూడా కాల్ సెంటర్ సిబ్బంది మానిటరింగ్ చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడంతో పాటు, మౌలిక వసతులకు సంబంధించి కూడా మానిటరింగ్ అన్నారు. అదేవిధంగా మండలాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటు గురించి ఆ కాల్ సెంటర్ నుంచి వివరాలు సకాలంలో అప్లోడ్ అవుతున్నాయా లేదా అని చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి డి ఎల్ డి ఓ రవికుమార్, వయోజన విద్య అధికారి నాగేశ్వరరెడ్డి లును మానిటరింగ్ అధికారులుగా నియమించారు.

భవానీనగర్ రోడ్డు పనులను వేగవంతం చేయండి

- కమిషనర్ హరిత

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి టీటీడీ పరిపాలనా భవనం ప్రక్కన భవానీనగర్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత గురువారం పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి టీటీడీ పరిపాలనా భవనం ప్రహరి గోడను ఆనుకొని భవానీనగర్ గుండా రైల్వే కాలనీ వైపుగా 500 మీటర్ల పొడవుతో వెలుతున్న కాలువను నూత నంగా నిర్మించడం జరుగుతున్నదని, అనంతరం దానిపై స్లాబ్ వేసి రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలి పారు. ఈ రహదారి పూర్తి అయితే చుట్టు ప్రక్కల చాలా ప్రాంతాలకు సౌకర్యవంతమైన రహదా రిగా ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే కాలువను పటిష్టంగా నిర్మించి, దానిపై స్లాబ్ ను వేయడంతో బాటు సిసి రోడ్డును నిర్మించే పనులు కూడా తుది దశకు చేరుకుంటున్నట్లు తెలిపారు. లైటింగ్ వేసేందుకు దిమ్మెలు కూడా నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సూచ నలు జారీ చేస్తూ రోడ్డు నిర్మాణ పనులపై నిరంతర పర్యవేక్షణ వుండాలని, పండుగలోపు అన్ని పనులు పూర్తి చేసి రోడ్డు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. కమిషనర్ వెంట తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ సహాన్ వున్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ చాటారు. తుమ్మలగుంటలో జరిగిన నిడ్జామ్ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో శ్రీరాంనగర్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 26 మంది పాల్గొనగా, వారిలో పి. నిత్య హాసిని అండర్ 16 విభాగంలో షాట్‌పుట్‌లో మొదటి బహుమతి, జావెలిన్ త్రో నందు మొదటి బహుమతి వై.యశ్వంత్ అండర్-16 విభాగంలో జావెలిన్ త్రో లో 3వ బహుమతి టి.జనని అండర్- 4 విభాగంలో జావెలిన్ త్రో నందు 2వ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రూపాదేవీ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది విద్యార్థులతో పోటీపడి మంచి బహుమతులు గెలుచుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమని తెలియజేశారు. విద్యార్థులకు చక్కటి శిక్షణ కల్పించిన పిఇటి మేఘనను ఈ సందర్భంగా అభినందించారు. ఏజిఎం సురేష్ గెలుపొందిన విద్యార్థులను ఈ సందర్భం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్చార్జ్‌లు కల్పన, జానకి, పిఇటి మేఘన, ఏఓ సురేష్ పాల్గొన్నారు.

సమ్మె పిలుపు నేపథ్యంలో ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టండి : నగర కమిషనర్

విశాలాంధ్ర– చిత్తూరు: పురపాలక శాఖ పరిధిలో ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మె పిలుపు నేపథ్యంలో నగరపాలక పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ఎలాంటి ఆటకం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కమిషనర్ అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మార్గనిర్దేశం చేశారు. ప్రధాన రహదారుల్లో స్వీపింగ్ పనులకు, క్షేత్రస్థాయిలో చెత్త సేకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అధిక మొత్తంలో వ్యర్ధాల సేకరణకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అవసరమైతే డ్వాక్రా మహిళల సాయం తీసుకోవాలన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

నాడు ప్రజావేదికను కూల్చి ప్రజలకు దూరమైన జగన్

నేడు గ్రామంలో దిమ్మను కూల్చి

టికెట్ కోల్పోయిన స్వామి

విశాలాంధ్ర – కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజక వర్గం, కార్వేటి నగరం మండలం, యం యం విలాసం పంచాయితీ, వడ్డీ ఇండ్ల వద్ద కూడలిలో జనసైనికులు ఏర్పాటు చేసిన దిమ్మను స్థానికి మండల తహసీల్దార్ మరియు సిబ్బందితో వచ్చి కూల్చి వేశారు. అంతకుముందే విషయం తెలుసుకున్న నియోజ కవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న వడ్డీ వీళ్లకు చేరుకొని గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించారు. గ్రామానికి ఆనుకుని చెరువుల నున్న నిధులు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఉం డటం వలన ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు పడిపో యారు. దోమల అధికమై గ్రామస్తులు ఇబ్బంది పడ సాగుతున్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ నాడు ప్రజావేదికను కూల్చి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ దూరమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు వడ్డీ ఇండ్ల గ్రామంలో దిమ్మను కూల్చి పాముఖ్యమంత్రి నారాయణస్వామి ఎమ్మెల్యే టికెట్ కోల్పోయారని ఎద్దేవా చేసారు. ఆ ప్రాంతంలో జనసేన జెండాను ఎగరవేయడం ఖాయమని తెలియ జేసారు. ఏది ఏమైనా ఇక మూడు నెలల మాత్రమే మీ ప్రభుత్వమని, మూడు నెలల తర్వాత జనరంజక పాలన వస్తుందని తెలిపారు. వడ్డీ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలి ఇంకా మంజూరు చేయలేదని, నిత్యం రోడ్ల మీద ప్రవహిస్తున్న నీటిని పైపుల ద్వారా బయటికి పంపించలేక పోతున్నారని, కలికిరిండ్ల వద్ద ఒక వైసీపీ నాయకుడు జాతీయ రహదారి ప్రక్కన రోడ్లు భవనముల శాఖ స్థలంలో అక్రమ ంగా కట్టుకున్నరెండు ఇండ్లను తొలగించ లేకపోతున్నారని, అలాంటి అధికార యంత్రాంగం ఇక్కడ పనిచే స్తుందని, చేతకాని వ్యవస్థలో ప్రజలు మగ్గుతు న్నారని, వైసీపీకి చరమగీతం పడాల్సిన రోజులు దగ్గరపడ్డాయని ఈ సందర్భంగా తెలిపారు. దిమ్మను తొలగించిన అధికారులు, అక్రమ కట్టడాలను, అక్రమ దిమ్మలను, అక్రమ స్థలాలను, అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగించే దమ్ముందా అని ప్రశ్నించారు. అసమర్థులైన పాలకుల మాట విని ఇబ్బందులు తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శులు రాఘవ, నరేష్, నియోజ కవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై, మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవా, యం యం విలాసం పంచాయతీ అధ్యక్షులు రుద్ర, జనసేన నాయకులు నాదముని, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, జన సైనికులు, సమావేశంలో మాట్లాడుతున్న జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలో ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఎంపికైంది. గురువారం గూడూరులోని విశ్రాంత ఉద్యో గుల భవనంలో ఏర్పాటు చేసిన సమావే శంలో నూతన కార్యవర్గాన్ని ఆ అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా ఇస్కపల్లి శివ ప్రసాద్, చిరువెళ్ల కృష్ణ మోహన్, గౌరవ సలహాదారులుగా మల్లవరపు మనోహర్ రెడ్డి, గుంటమడుగు సుబ్బరామరాజు, ఆనిమెళ్ల శివ కుమార్, ప్రధాన అధ్యక్ష కార్యదర్శులుగా షేక్. జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మీజూరు మల్లికార్జున్ రావు, పేటేటి గిరీష్ కుమార్, పరుచూరు బాలకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా గుమ్మడి అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా తిరుమలశెట్టి భవానీప్రసాద్, సహాయ కార్యదర్శిగా తులసీరాజు, పరిశీలకులుగా బాబూ మోహన్ దాస్, ఆత్మకూరు సురేష్, శానాటి సుధీర్, కార్యవర్గ సభ్యులుగా చిట్టెంశెట్టి ప్రసాద్, మంగళపూరు శ్రీనివాసులు, సవరపు కిషోర్ కుమార్, చిట్టేటి నిరంజన్, నన్నూరు లక్ష్మణ్, డబ్బు కృపానిధిలను ఎన్నుకున్నారు.